ప్రజల మాట ప్రగతి బాట

సిర్పూర్ కాగజ్‌నగర్ నియోజకవర్గం



గ్రామంలో పూర్తయిన సెగ్రిగేషన్ షెడ్



వాడలో నిర్మించిన డ్రైనేజీ



అందుబాటులోకి వచ్చిన రైతువేదిక



మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్

# ప్రగతి పథంలో చేడ్వాయి

- ఎటుచూసినా అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం
- పూర్తయిన శ్మశాన వాటిక, పల్లె ప్రకృతి వనం, సెగ్రిగేషన్ షెడ్
- అందుబాటులోకి రైతువేదిక
- గ్రామస్తుల హర్షం



వీధిలో వేసిన అంతర్గత సీసీ రోడ్డు

పెంచికల్‌పేట్, అక్టోబర్ 29 : మండలంలోని చెడ్వాయి గ్రామం అభివృద్ధి పథంలో పయనిస్తున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వం పల్లె ప్రగతిలో భాగంగా నిధులు మంజూరు చేయడంతో పంచాయతీ పాలకవర్గ సభ్యులు ప్రజలకు ఇబ్బందుల్లేకుండా దశలవారీగా ప్రాధాన్యత క్రమంలో పనులు చేపడుతున్నారు. ఇప్పటికే హరితహారం, శ్మశాన వాటిక , పల్లె ప్రకృతి వనం, పాఠశాలలు, కార్యాలయాలు, రోడ్డుకిరువైపులా మొక్కలు నాటి సంరక్షిస్తూ ఆహ్లాదకరమైన వాతావారణం ఉండేలా చూస్తున్నారు. గ్రామంలో మొత్తం 520 కుటుంబాలు ఉండగా, (2671) జనాభా నివసిసున్నారు. సీఎం కేసీఆర్ అందిస్తున్న నిధులు, ఎమ్మెల్యే కోనప్ప ప్రత్యేక కృషి గ్రామస్తుల సహకారంతో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నారు. వాటికి తోడు అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తున్నారు. రూ.10 లక్షలతో డ్రైనేజీలు, రూ. 2.5 లక్షలతో కల్వర్టులు నిర్మించారు. రూ. 15 లక్షలతో అంతర్గత రోడ్ల మరమ్మతులకు సీసీ రోడ్ల నిర్మాణానికి రూ. 85 లక్షలు , 4 మిషన్ భగీరథ ట్యాంకులు, రూ. 3 లక్షలతో కార్యాలయాల్లో మరుగుదొడ్లు నిర్మించారు. ఇప్పటికే గ్రామంలో 227 మంది ఆసరా పెన్షన్లు అందుకుంటున్నారు. కల్యాణలక్ష్మి ద్వారా 120 మందికి లబ్ధి చేకూరింది. దళితబంధు కింద ఒక్కరికీ రూ. 10 లక్షలు, బీసీబంధు కింద 8 మందికి రూ. 8 లక్షలు, గొర్రెల యూనిట్ ద్వారా ఒకరికి అందింది. 16 మంది రైతు కుటుంబాలకు రైతు బీమా కింద రూ. 80 లక్షలు అందాయి. రైతుబంధు కింద 803 మందికి ఏడాదికి రూ. 1 .10 లక్షలు అందించారు. 'మన ఊరు-మనబడి' ద్వారా రూ. 12 లక్షల నిధులతో స్కూల్లో సకల సౌకర్యాలు కల్పించారు. స్వరాష్ట్రంలో ఎన్నడులేని విధంగా గ్రామంలో అభివృద్ధి జరిగిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసున్నారు. మరోవైపు రోడ్డుకిరువైపులా నాటిన మొక్కలు, పాఠశాలలు, కార్యాలయాల్లో నాటిన మొక్కలు ఏపుగా పెరిగి పచ్చదనంతో ఆహ్లాదాన్ని తలపిస్తున్నాయి.

### ఎమ్మెల్యే కోనప్ప సహకారంతోనే..



ఎమ్మెల్యే కోనప్ప సహకారంతో గ్రామం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతున్నది. మా గ్రామానికి అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఒకేసారి రూ. 40 లక్షల నిధులు మంజూరు చేయించారు. అంతకుముందు మరో రూ. 20 లక్షలు ఇచ్చారు. వాటికి తోడు రూ. 10 లక్షల నిధులతో గ్రామపంచాయతీ నుంచి సీసీ రోడు వేసినం. ఇప్పుడు ఏ వీధి చూసినా శుభ్రంగా కనిపిస్తున్నది.

-ఎస్కే బాబు, నాయకుడు చేడ్వాయి

### అందరి సహకారంతోనే ..



గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతోనే గ్రామాన్ని అన్నిరంగాల్లో చేసేందుకు ముందుకు వెళ్తున్నాం. ఇప్పటికే శ్మశాన వాటిక , సెగ్రిగేషన్ షెడ్డు , పల్లె ప్రకృతి వనం, సీసీ రోడ్లు, డ్రైనేజీలు పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చినం. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నాం. భవిష్యత్‌లో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తాను.

-సీహెచ్ సుజాత ,సర్పంచ్ చేడ్వాయి



పూర్తయిన శ్మశాన వాటిక

# పనిచేసే ప్రభుత్వాన్ని ఆదరించాలి

- దహెగాం జడ్పీటీసీ శ్రీరామారావు
- గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం



దహెగాం : మండలకేంద్రంలో మ్యానిఫెస్టో కరపత్రాలను ఓటర్లకు వివరిస్తున్న జడ్పీటీసీ శ్రీరామారావు

దహెగాం,అక్టోబర్ 29 : ప్రజల కోసం పనిచేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాలని జడ్పీటీసీ శ్రీరామారావు కోరారు. మండలకేంద్రంతో పాటు పీపీరావు కాలనీ, కల్వాడ, సాలీ గాం గ్రామాల్లో రైతుబంధు సమితి మండల కన్వీనర్ కంభగౌని సంతోష్‌గౌడ్‌తో కలిసి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కోనప్ప సారథ్యంలో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. అదేవిధంగా ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దని, కారు గుర్తుకు ఓటు వేస్తే మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రచారంలో వైస్ ఎంపీపీ చౌదరి సురేశ్, సర్పచ్‌లు ఆయిల్ల శంకర్, హట్కరి గోపీబాయి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### బెజ్జూర్ మండలంలో..

బెజ్జూర్, అక్టోబర్ 29 : మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం ఊపందుకుంటున్నది. ఇందులో భాగంగా ఆదివారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి కోనప్పను భారీ మెజార్టీతో గెలుపించాలని అభ్యర్థిస్తున్నారు. ప్రచారంలో కో-ఆప్షన్ సభ్యుడు బషారత్ ఖాన్, సర్పంచ్‌లు రవి, సంతోష్ కుమార్, నాయకులు పెంటయ్య పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

సిర్పూర్(టీ), అక్టోబర్ 29 : మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప గెలుపు కోసం నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. నవేగాం గ్రామంలో ఆదివారం ఇంటింటా తిరుగూతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు యాదగిరి బ్రహ్మయ్య, తోట మహేశ్, కీజర్ హుస్సేన్, నజర్ హుస్సేన్, సుహేల్ అహ్మద్, అఫ్సర్‌ఖాన్, నర్గేవార్ రాజు, తరుణ్ పాల్గొన్నారు.



సిర్పూర్(టీ) : నవేగాంలో ప్రచారం చేస్తున్న మండల నాయకులు



బెజ్జూర్ : మర్తిడిలో ప్రచారం చేస్తున్న కో-ఆప్షన్ సభ్యుడు , నాయకులు